This Question Paper consists of 32 questions 8 printed pages.
8 పుటలున్న ఈ ప్రశ్నపత్రములో 32 ప్రశ్నలున్నవి.

Roll No.
రోల్ నెం.

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | | | |

**Code No.** **59/S/O/T**
కోడ్ నెం.
**Set /** సెట్ **A**

# TELEGU
# తెలుగు
# (205)

Day and Date of Examination ..........................................................................
(పరీక్ష యొక్క తేదీ మరియు సమయము)

Signature of Invigilators 1. ..........................................................................
(ఇన్విజిలేటర్ల యొక్క సంతకము)

2. ..........................................................................

**సూచనలు:**

1. అభ్యర్థి తన రోల్ నంబరు ప్రశ్నాపత్రం తొలి పుటపై వేయాలి.
2. ప్రశ్నాపత్రం లోని మొత్తం పుటల సంఖ్య ప్రశ్న పత్రం తొలి పుట పై భాగం లోని పుటల సంఖ్యతో సరిపోయిందో లేదో సరి చూచుకోవాలి. ప్రశ్నలు వరుస క్రమంలో ఉన్నది లేనిది కూడా సరిచూచుకోవాలి.
3. సంక్షిప్త (ఆబ్జెక్టివ్) ప్రశ్నలలో ప్రతి ప్రశ్నకు (A), (B), (C) మరియు(D) అనే నాలుగు జవాలున్నాయి. సరైన సమాధానం గుర్తించి, మీ కిచ్చిన సమాధాన పత్రంలో రాయాలి.
4. సంక్షిప్త ప్రశ్నలకు వేరుగా సమయం కేటాయించలేదు. అన్ని ప్రశ్నలకు నిర్ణీత గడువు లోపల జవాబులు రాయాలి.
5. సమాధానాల పుస్తకంలో ఎటువంటి గుర్తులు, సంజ్ఞలు, రోలు నంబరు వేయరాదు. దీన్ని అతిక్రమించిన వాళ్ల అనర్హులుగా గుర్తింపబడతారు.
6. ప్రశ్నపత్రం కోడ్ నెం. 59/S/O/T సెట్ A సమాధాన పత్రం మీద రాయాలి.

# TELEGU

## తెలుగు

## (205)

సమయం 3 గంటలు ] [ గరిష్ఠ మార్కులు : 100

**గమనిక :** (i) అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.

(ii) అన్ని ప్రశ్నలకు మార్కులు సూచించబడ్డాయి.

(iii) నిర్దేశిత సమయంలోనే జవాబులు రాయాలి.

బహుళైచ్ఛిక ప్రశ్నలు వీటి సమాధానాలు మీ సమాధాన పుస్తకంలో రాయండి.

**1.** ''పత్రిక'' అనే మాటకు అర్థం 1

(A) ప్రత్యేకం (B) చిహ్నం

(C) ప్రధానం (D) ప్రకోపం

**2.** ''హంపి'' ప్రసిద్ధి చెందినది 1

(A) క్రీడలకు (B) పంటలకు

(C) శిల్పాలకు (D) చిత్రాలకు

**3.** శ్రీనాథ కవిని సత్కరించిన వారు 1

(A) రామరాయలు (B) శ్రీకృష్ణ దేవరాయలు

(C) ప్రౌఢ దేవరాయలు (D) భర్తృహరి

**4.** వేయి స్తంభాల గుడి ఉన్న చోటు 1

(A) హంపి (B) అజంతా

(C) అమరావతి (D) హనుమకొండ

**5.** గాంధీజీ పుట్టిన రాష్ట్రం 1

(A) రాజస్థాన్ (B) ఉత్తర ప్రదేశ్

(C) మధ్య ప్రదేశ్ (D) గుజరాత్

**6.** తిమ్మక్క తన పద్యాలను ఏ ఛందస్సులో రచించెను? 1

(A) మంజరీ ద్విపద

(B) సీసం

(C) కందము

(D) తేటగీతి

**7.** దుర్గాభాయికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన బిరుదు 1

(A) పద్మశ్రీ

(B) భారతరత్న

(C) పద్మభూషణ్

(D) పద్మవిభూషణ్

**8.** కొమురంభీం ఏ గిరిజన జాతికి చెందిన వాడు? 1

(A) ఎరుకల

(B) కోయదొర

(C) కొండదొర

(D) గోండు

**9.** ''సీతా స్వయంవరం'' పాఠం రామాయణంలోని ఏ కాండ లోనిది ? 1

(A) యుద్ధకాండ

(B) బాలకాండ

(C) సుందరకాండ

(D) అయోధ్యకాండ

**10.** ''విజయనగర సామ్రాజ్యం'' పాఠ్య రచయిత 1

(A) సురవరం ప్రతాపరెడ్డి

(B) గురజాడ అప్పారావు

(C) రాచమల్లు రామచంద్రారెడ్డి

(D) కొలకతారి ఇనాక్

**11.** ''స్వభాష'' గురించి పానుగంటి వారి అభిప్రాయాలను తెల్పండి. 5

లేదా

గిరిజనుల సంస్కృతిని తెల్పుతూ, ఒక వ్యాసం రాయండి.

**12.** ''నీవేమైనా చేయగలవు'' అనే గేయం ద్వారా బోయి భీమన్న ఇవ్వదలచుకున్న సందేశమేమిటి? 5

లేదా

''ఎందుకు పారేస్తాను నాన్నా'' కథ ఇతివృత్తాన్ని వివరించండి.

**13.** దాశరథి ''మహాంధ్రోదయం'' కావ్యం 4

లేదా

జాషువా ''బాపూజీ'' కావ్యం

**14.** విజయనగర రాజ్యంలోని సాంస్కృతిక వైభవాన్ని తెలపండి. 4

లేదా

సమాచార సాంకేతిక విజ్ఞానపు ఆవశ్యకతను తెలపండి.

**15.** ''సీతాస్వయంవరం'' గాథను తెల్పండి. 4

లేదా

ప్రహ్లాదుని భక్తిని వివరించండి.

**16.** కింది వాటిల్లో ఆరింటికి జవాబు రాయండి. 18

(అ) రాయడం ఎన్ని రకాలు?

(ఆ) గురజాడ చెప్పిన దేశభక్తి ఎటువంటిది?

(ఇ) కృషిని నమ్ముకున్న వాళ్ళకు ఏం జరుగుతుంది?

(ఈ) శాస్త్రీయ పద్ధతి, శాస్త్ర దృష్టి అంటే ఏమిటో వివరించండి.

(ఉ) దాశరథి ఏ విధంగా, ఎవరిని మేల్కొల్పాడు?

(ఊ) తెలుగు విద్యార్థుల సభలో అధ్యక్షుడు ఏం మాట్లాడారు?

(ఎ) శిల్పకళ, చిత్రకళ ల గురించి వివరించండి.

(ఏ) గుర్రం జాషువా గురించి తెలపండి.

(ఐ) దుర్గాబాయి జైలు జీవితాన్ని గురించి వర్ణించండి.

(ఒ) క్రీడల వల్ల కలిగే ప్రయోజనాలను తెలపండి.

**17.** కింది పద్యాల్లో ఒక దానికి ప్రతిపదార్థ తాత్పర్యము రాయండి. 5

వితతోల్కాశనిపుంజ మొక్కొ యనగా విస్వీధి విత్తిప్త ప<br>క్షతి వాతాహతి దూతి తూల శకలాకారంబులై వారిద<br>ప్రతతుల్ సాల్పడి నల్లడం జెదరగా బాటెన్ మనోవేగుడై<br>పతగేంద్రుం డమృతాంతికంబునకు దత్పాలుర్ భయంబదగన్

లేదా

నిన్నున్ మెచ్చరు నీతిపార మహిమ న్నీ తోడి దైత్యార్భకుల్
గన్నారన్నియు జెప్ప నేర్తురు గదా! గ్రంథార్థముల్ దక్షులై
యన్నా యెన్నడు నీవు నీతిమతి వౌదంచున్ మహావాంఛతో
నున్నాడన్నను గన్న తండ్రీ భవదీయోత్కర్షముం జూపవే

**18.** 'బారిష్టరు పార్వతీశం' నవల ప్రాముఖ్యతను, నవలలోని అంశాలను విశ్లేషించండి. 5

**19.** పార్వతీశం రైలు ప్రయాణాన్ని వర్ణించండి. 4

లేదా

పార్వతీశం ఇంగ్లాండు పర్యటన వివరాలను తెలపండి.

**20.** కింది వాటిల్లో రెండింటికి జవాబులు రాయండి : 6

(క) పార్వతీశం వ్యక్తిత్వం

(ఖ) ఇంగ్లండు పర్యటన ముఖ్యాంశాలు

(గ) బారిష్టరు పార్వతీశం నవలలోని హాస్య సన్నివేశాలు

**21.** కింది వాటిల్లో ఒక దానికి 10 వాక్యాల జవాబులు రాయండి : 3

(క) బాలికల పరిరక్షణకు ప్రభుత్వాలు తీసుకోవలసిన చర్యలు

(ఖ) విద్యా వ్యవస్థలో ఉన్న లోటుపాట్లు

(గ) నేటి యువతరం – రాజకీయల ప్రభావం

**22.** ఈ కింది పద్యానికి భావం రాయండి : 3

(క) పూర్వ పశ్చిమ గోళాలు మోకరించి
యే మహావ్యక్తి కొగి నమస్కృతులు తెలిపె
నట్టి బాపూజీ మనమధ్య బుట్టుకతన
సభ్యతాస్ఫూర్తి భరత వర్షమున కమరె

లేదా

(ఖ) కింది వచనం చదివి, దాని కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

రమేష్ డాక్టర్ డిగ్రీ పూర్తి చేసిన యువకుడు. సొంత ఊరికి కొంత సేవ చేయాలనుకున్నాడు. గ్రామంలో ఒక ఆసుపత్రి ప్రారంభించాడు. ఆస్పత్రి పేరు 'దీనబంధు'.

ప్రశ్నలు:

(అ) డాక్టర్ డిగ్రీ పూర్తి చేసిన యువకుడి పేరు ఏమిటి?

(ఆ) రమేష్ ఊరి కోసం ఏం చేయాలనుకున్నాడు?

(ఇ) రమేష్ ప్రారంభించిన ఆసుపత్రి పేరు ఏమిటి?

**23.** (క) కింది వాటిల్లో రెండింటికి అర్థాలు రాసి, వాటిని స్వంత వాక్యాల్లో ప్రయోగించండి. 4

(i) మోకరిల్లు

(ii) మొసలి కన్నీరు

(iii) తల మానికం

(iv) విజయవంతంగా

లేదా

(ఖ) కింది వాటిల్లో రెండింటిని సోదాహరణంగా వివరించండి.

(i) ఆదేశం

(ii) పరపదం

(iii) లోకోక్తి

(iv) ఉపమానము

**24.** ఉత్ప్రేక్షాలంకారాన్ని లేదా లాటాను ప్రాసాలంకారాన్ని వివరించండి. 2

**25.** మత్తేభ పద్య లక్షణాలను వివరించండి. 3

లేదా

ఈ కింది పద్యపాదాన్ని గుర్తించి యతి ప్రాసలను తెలపండి.

జేరగ నీక యేర్చుచు బ్రసిద్ధముగా నమృతంబు చుట్టు ర

**26.** కింది వాటిల్లో రెండు సమాసాలు వివరించండి. 2

(క) స్వర్గ లోకము

(ఖ) కోపానలము

(గ) త్రివర్ణాలు

(ఘ) రామరాజ్యము

**27.** కింది పదాల్లో రెండింటికి సంధి విశేషాలు తెలపండి. 2

(క) శ్రీమన్నారాయణుడు

(ఖ) అయ్యురగము

(గ) విజయోత్సాహము

(ఘ) ఏకైక

లేదా

శ్రీశ్రీ మహాప్రస్థానం అనే అద్భుత కావ్యాన్ని రాసారు. ఆ కావ్యం విప్లవోద్యమ భావాలను రేకెత్తించింది. ఈ పై వాక్యాల్లోని భాషా భాగాలను గుర్తించండి.

**28.** కింది వాటిల్లో ఒక దానికి వ్యుత్పత్తి, అర్థం రాయండి. 1

(క) పంకజము

(ఖ) దైత్యులు

(గ) దాశరథి

(ఘ) అంబుధి

**29.** కింది పదాలకు ప్రకృతి, వికృతులు రాయండి. 2

(క) అంబ

(ఖ) పుణ్యము

(గ) దవ్వు

(ఘ) వంశము

**30.** (క) కింది వాటిల్లో రెండింటికి నానార్థాలు రాయండి. 2

(i) రాజు

(ii) ఉత్తరం

(iii) చాపము

(iv) హరి

లేదా

(ఖ) కింది వాటిల్లో రెండింటికి వ్యతిరేక పదాలు రాయండి.

(i) మంచి

(ii) అబద్ధము

(iii) చీకటి

(iv) బలము

**31.** మీ పాఠ్యాంశాల ఆధారంగా కింది ఖాళీలను పూరించండి. 3

(క) బారిష్టరు పార్వతీశం ____________ ప్రధానమైన నవల

(ఖ) విజయనగర చక్రవర్తుల కాలంలో ____________ పరమావధి పొందెను.

(గ) తరతరాల మానవుల అనుభవాలకు ____________ ప్రతీకలు

**32.** కింది పదాలను నిఘంటు క్రమంలో అమర్చి అర్థాలు రాయండి. 3

(క) అల

(ఖ) ఇంగితజ్ఞానం

(గ) కావ్యము

(ఘ) అమ్మ

(ఙ) కమలము

(చ) గణము

★ ★ ★